క్లుప్తంగా

అంజన్నకు ప్రత్యేకపూజలు

దేవరకద్ర: చిన్నరాజమూర్ ఆంజనేయస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భాద్రపద శుద్ధ త్రయోదశి సందర్భంగా స్వామి వారి మూలవిరాట్‌కు అభిషేకం చేశారు. మహా మంగళ హారతి ఇచ్చారు. భక్తులు అధికసంఖ్యలో స్వామిని దర్శనం చేసుకున్నారు.

నేడు యజ్ఞ మహోత్సవం

స్టేషన్ మహబూబ్‌నగర్: విశ్వకర్మ భగవానుడి యజ్ఞ మహోత్సవాన్ని మంగళవారం పట్టణంలోని మోనప్పగుట్టలో నిర్వహిస్తున్నట్లు పాలమూరు పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు రమేష్‌చారి సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, పట్టణ పురప్రముఖులు పాల్గొంటారని పేర్కొన్నారు.

ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

చిన్నచింతకుంట: లాల్‌కోటలో ఈశ్వర, వేంకటేశ్వర, ఆంజనేయ స్వాముల బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభంగా ప్రారంభమయ్యాయి. మూడురోజులపాటు జరిగే వేడుకల్లో భాగంగా సోమవారం ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం రథోత్సవం, రుద్రాభిషేకం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

చౌడూర్‌లో గ్రామకంఠం లొల్లి

నవాబుపేట: మండల పరిధిలోని చౌడూర్ గ్రామంలో గ్రామకంఠం స్థలంలో అక్రమ నిర్మాణం చేపట్టారని కొందరు స్థానికులు ఆందోళన చేపట్టారు. సోమవారం గ్రామంలో స్థలం ఆక్రమణకు గురైతే అధికారులు స్పందించటం లేదని ఆరోపించారు. మండల అధికారులు స్పందించి న్యాయం చేయకపోతే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. మాజీ సర్పంచ్ వెంకటేష్ తదితరులు ఉన్నారు.

మరమ్మతు పనుల పరిశీలన

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక 40వ వార్డు పరిధిలోని షాషాబ్ గుట్ట నుంచి న్యూటౌన్ వెళ్లే దారి మధ్యలో ఇటీవల మిషన్ భగీరథ పథకం పైపులైన్ మరమ్మతుకు గురైంది. దీంతో అక్కడ చేపట్టిన పనులను సోమవారం మున్సిపల్ చైర్మన్ ఎ.ఆనంద్ కుమార్‌గౌడ్ పరిశీలించారు. వెంటనే ఈ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పదో వార్డు శ్రీకృష్ణానగర్ కాలనీలో పర్యటించారు. అంతకుముందు పెద్దచెరువు కట్ట వద్ద వెలసిన ఆంజనేయ స్వామి ఆలయం వద్ద తాగునీటి కోసం వేసిన పవర్ బోరును ప్రారంభించారు.

ఇబ్బందులు ఉండొద్దనే కాల్వకు మరమ్మతు

మిడ్జిల్: రైతులకు ఇబ్బంది ఉండొద్దనే ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి యుద్ధ ప్రతిపాదికన కేఎల్ కాల్వకు మరమ్మతు చేయించామని.. తిరిగి సోమవారం సాగు నీరు అందించామని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేఎల్‌ఐ కాల్వ వనపర్తి నియోజకవర్గంలో కూడా తెగిపోవడంతో అక్కడ పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే మేఘారెడ్డితో మాట్లాడగా ఆయన కూడా.. పనులు పూర్తి చేయించారని వివరించారు.

కార్యవర్గం ఎన్నిక

మహబూబ్‌నగర్ రూరల్: మదాసీ, మదారి కురువ ఉద్యోగుల ఎస్సీ సంక్షేమ సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ధన్వాడ రాములు సమక్షంలో కన్వీనర్‌గా కె.నాగరాజు, కోకన్వీనర్‌గా జోగు శ్రీశైలం ఎన్నికయ్యారు.

రోడ్డు మరమ్మతు చేయించిన నాయకులు

అడ్డాకుల: నందిపేట నుంచి బస్వాయపల్లి గ్రామం మీదుగా దేవరకద్ర వెళ్లే దారి వరకు సొంత ఖర్చులతో యూత్ కాంగ్రెస్ నాయకులు సోమవారం రోడ్డు మరమ్మతు పనులు చేయించారు. రోడ్డు గుంతలు పడడం వల్ల వాహన దారులు ఇబ్బందులకు గురి కాకుండా చర్యలు చేపట్టినట్లు యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ సూదిరెడ్డి లక్ష్మీకాంత్‌రెడ్డి తెలిపారు. నందిపేట ప్రెసిడెంట్ భాస్కర్, నాయకులు కుర్వ శ్రీకాంత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పేదలకు అండగా కాంగ్రెస్



దేవరకద్ర: పేద మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి తెలిపారు. సోమవారం దేవరకద్రలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తామన్నారు. తహసీల్దార్ ఎల్లయ్య, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఆర్‌ఐ శరత్, అరవింద్‌రెడ్డి, అంజిల్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

అడ్డాకుల: శాఖపూర్‌నకు చెందిన శిరీషకు చికిత్స నిమిత్తం మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆమె కుటుంబసభ్యులకు సోమవారం అందజేశారు. జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీటీసీ కృష్ణయ్య, నాయకులు పాల్గొన్నారు.



పాత పాలమూరు గణపతి..



శివశక్తి నగర్ గణపయ్య..





16 వార్డు గణనాథులు..







జిల్లా కేంద్రంలో నిమజ్జనానికి తరలుతున్న వివిధ యువజన సంఘాల వారి గణనాథులు

గణపతి బప్పా మోరియా..



గణేష్ లడ్డూ అందుకున్న కలెక్టర్ విజయేందిర

సాక్షినెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా గణపతి నిమజ్జన వేడుకలు కనుల పండువగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో ప్రముఖులు పాల్గొన్నారు. వేడుకల్లో యువత, మహిళలు, చిన్నారుల నృత్యాలు, కోలాటాలు, భజనలు ఆకట్టుకున్నాయి. హన్వాడ, నవాబుపేటల్లో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. పండుగలు సంప్రదాయానికి ప్రతీకల కలెక్టర్ విజయేందిర అన్నారు. కలెక్టరేట్‌లో నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో సోమవారం వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు ఆమెకు లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మోహన్‌రావు, ఆర్‌డీఓ నవీన్, ఏఓ శంకర్ పాల్గొన్నారు. దేవరకద్రలో ఆదివారం ప్రారంభమైన నిమజ్జన వేడుక సోమవారం ఉదయం వరకు కొనసాగింది. దేవరకద్రలోని కన్యాకాపరమేశ్వరి ఆలయ వినాయకుడి లడ్డూను అల్లంపల్లి లక్ష్మీనారాయణ రూ. 1,11,111 లకు దక్కించుకున్నారు.



జిల్లాకేంద్రం క్లాక్‌టవర్ చౌరస్తాలో స్వాగత మండపం వద్ద కోలాహలం



పాతపాలమూరులో చిన్నారుల సందడి



చిన్నారుల సందడి



వెన్నచేడ్‌లో..



జడ్చర్లలో లడ్డూను దక్కించుకున్న భక్తుడు రమేష్



జిల్లా కేంద్రంలో డీఎస్పీతో యువత



నిమజ్జనంలో యువత సందడి



హన్వాడలో..



గణేశ్‌నగర్‌లో యువత నృత్యం





జడ్చర్ల స్వాగత మండపం వద్ద చిన్నారి నృత్యం.. ఖడ్గం చదువుతున్న వీరశైవుడు

జడ్చర్లలో అట్టహాసంగా..



జడ్చర్ల గౌరీ శంకర్‌కాలనీలో కోలాటం

జడ్చర్ల టౌన్: బోలో గణేశ్ మహారాజ్‌కి జై అంటూ జడ్చర్లలో సోమవారం గణేష్ నిమజ్జనం అట్టహాసంగా నిర్వహించారు. మేళతాళాలు, నృత్యాలు, కోలాటాలతో వైభవంగా శోభాయాత్ర సాగింది. నాగసాల చెరువులో నిమజ్జనం నిర్వహించారు. సీఐ ఆదిరెడ్డి నేతృత్వంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మున్సిపల్ కమిషనర్ రాజయ్య, సిబ్బంది పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతులకు స్వాగతం పలికారు.


జడ్చర్ల సాయినగర్‌లో పాలాది రమేష్ రూ.2 లక్షల1 వేయికి వేలం పాటలో స్వామివారి లడ్డూను దక్కించుకున్నారు.



జిల్లా కేంద్రంలో బాలగణపతి..



భగీరథ కాలనీలో మహిళల సందడి





జిల్లా కేంద్రంలో వేపూర్ గేరిలో.. నిమజ్జన వేడుకల్లో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సందడి

భారీ భద్రత

- జిల్లాకేంద్రంలోని ముఖ్య కూడళ్లలో తనిఖీలు చేసిన డాగ్‌స్క్వాడ్ టీం

మహబూబ్‌నగర్ క్రైం: జిల్లాకేంద్రంలో నిమజ్జనం కోసం పోలీస్ శాఖ భారీ పోలీస్ భద్రత ఏర్పాటు చేసింది. ఎస్పీ డి.జానకితో పాటు అదనపు ఎస్పీ, ముగ్గురు డీఎస్పీలు, 8మంది సీఐలు, 10మంది ఎస్‌ఐలు, 20మంది ఏఎస్‌ఐలు, హెడ్‌కానిస్టేబుల్స్, 150 కానిస్టేబుల్స్, 30 మంది స్పెషల్ పార్టీ, 50 మంది హోంగార్డులను బందోబస్తు కోసం ఉపయోగించారు. టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం మధ్యాహ్నం పోలీస్ సిబ్బందికి డీఎస్పీ వెంకటేశ్వర్లు విధుల కేటాయింపు చేశారు. ప్రతి విగ్రహం వద్ద ఒక కానిస్టేబుల్‌ను ఏర్పాటు చేయగా మసీద్, ఆలయాల దగ్గర పికెట్ నిర్వహించారు. ప్రతి విగ్రహానికి జియోట్యాగ్ చేసి రూట్‌మ్యాప్ ప్రకారం తరలించారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా పెట్టారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి శాంతి భద్రతలను పర్యవేక్షించారు. ఎస్పీ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్, నిఘా కెమెరాల ద్వారా సమీక్షించారు. ఎస్పీ కార్యాలయ బాంబు నిర్వీర్యక విభాగం పోలీస్ బృందం, డాక్ స్క్వాడ్ బృందం సోమవారం ఉదయం రైల్వే స్టేషన్, బస్టాండ్, క్లాక్‌టవర్ ఏరియాలో తనిఖీలు నిర్వహించారు. కొన్ని ప్రముఖ గణనాథుల మండపాలను సైతం తనిఖీ చేశారు.



బోయపల్లిలో నిమజ్జనానికి సిద్ధమైన గణపతి







దేవరకద్రలో క్రేన్‌ల సాయంతో గణనాథుల నిమజ్జనం చేస్తున్న యువత

గిరిజన ఉద్యోగ సంఘం ప్రచార కార్యదర్శిగా మహేందర్‌నాయక్



జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): తెలంగాణ గిరిజన ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా బాలుమహేందర్ నాయక్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా శంకర్ చౌహాన్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర ప్రధానకార్యదర్శి సురేష్ నాయక్ నియామక పత్రాలు జారీ చేశారు. అసోసియేషన్‌ను బలోపేతం చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

‘అర్ధరాత్రి ఇళ్లు కూల్చుతారా?’

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): క్రిష్టియన్‌పల్లిలోని 523 సర్వే నంబర్‌లో పేదల ఇళ్లను అర్ధరాత్రి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఎలా కూల్చుతారని గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్ ప్రశ్నించారు. సోమవారం స్థానిక బీఆర్‌ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2007లో కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలు ఇచ్చిందని ఇప్పుడు అదే ప్రభుత్వం కూల్చివేయడం దుర్మార్గమని అన్నారు. బాధితులకు మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అండగా నిలబడి వసతి కల్పిస్తే కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేయడం సరికాదన్నారు. బాధితులను ఎమ్మెల్యే యెన్నం కనీసం పట్టించుకోలేదన్నారు. రాజకీయ కక్షతోనే మాజీ మంత్రి తమ్ముడు శ్రీకాంత్‌గౌడ్‌పై కేసు నమోదు చేయించారని ఆరోపించారు. కేసును వెంటనే ఎత్తివేయాలని లేనిపక్షంలో వేల సంఖ్యలో తరలివచ్చి ధర్నా చేస్తామని హెచ్చరించారు. ముడా మాజీ చైర్మన్ వెంకన్న, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సిములు, గణేష్, రహమాన్, నరేంద్ర, సత్యం, కరుణాకర్, అన్వర్, చెన్నయ్య, నవకాంత్, భాస్కర్, కిషన్‌పవార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాజేశ్వర్‌గౌడ్

ఘనంగా మిలాద్-ఉన్ -నబీ

సాక్షినెట్‌వర్క్: జిల్లా కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో సోమవారం మిలాద్ - ఉన్ - నబీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రక్తదానం మానవతకు దర్పణమని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్ అన్నారు. జిల్లా కేంద్రం మోతీనగర్‌లోని సాద్ మజీద్‌లో మిలాద్ ఉన్ నబీ సందర్భంగా సిద్ధిఖ్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. ఖాజి గౌస్, మొహియొద్దీన్, బీఆర్‌ఎస్ నాయకులు ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు. ఆల్‌ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పేదలకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. సొసైటీ అధ్యక్షుడు జహంగీర్‌బాబా, కార్యదర్శి మహ్మద్‌యాఖూబ్, షేక్ మహమూద్, మహబూబ్ అలీ, జవాద్, ఆమీనా తదితరులు పాల్గొన్నారు. భూత్పూర్‌లో బీఆర్‌ఎస్ నాయకుడు మహ్మద్ సాధిక్ తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు. అడ్డాకుల, మూసాపేట మండలాల్లోని గ్రామాల్లో సోమవారం మసీదుల వద్ద అన్నదానం చేశారు. ముక్తార్ సాబ్, ఖాజామైనోద్దీన్, అబ్దుల్ ఖాదర్, కలీం, ఖదీర్, సలాం, ఆబిద్, సలీం, జమీర్ తదితరులు ఉన్నారు.



జిల్లాకేంద్రంలో రక్తదాతలను అభినందిస్తున్న ఇంతియాజ్ ఇసాక్

రక్తదానం ప్రాణాలు నిలబెడుతుంది



కోయిల్‌కొండ: రక్తదానం ప్రాణాలు నిలబెడుతుందని పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కుంభం శివకుమార్‌రెడ్డి జన్మదినం సందర్భంగా గార్లపహాడ్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. యువత తప్పనిసరిగా రక్తదానం చేయాలని సూచించారు. మండల కేంద్రంలో వేడుకల్లో కేక్‌కట్ చేశారు. నాయకులు వై.విద్యాసాగర్‌గౌడ్, జి.రవీందర్, రాజునాయక్, యాదవ్‌కుమార్, సుధాకర్‌రెడ్డి, జగన్, గౌస్, రవినాయక్, రాఘవేందర్‌రెడ్డి, రాముునాయక్, రామస్వామి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని ఎమ్మెల్యేకు వినతి

దేవరకద్ర రూరల్: ఇళ్ల స్థలాల విషయంలో తమకు న్యాయం చేయాలని కౌకుంట్ల గ్రామస్తులు సోమవారం ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1984లో అప్పటి ప్రభుత్వం కౌకుంట్లలో సర్వేనంబర్ 435, 436లో 15-84 ఎకరాల భూమిని సేకరించి అందులో 206 మందికి స్థలాలను కేటాయించారన్నారు. కాగా కేటాయింపులు సరిగ్గా జరగలేదని స్థల యజమానులు హైకోర్టు నుంచి ఆర్డర్ తెచ్చుకొని దౌర్జన్యంగా స్థలం నుంచి బయటకి పంపించారని అన్నారు. న్యాయం కోసం తమ దగ్గర ఉన్న ఆధారాలతో కోర్టును ఆశ్రయించామని పేర్కొన్నారు. తమరు కూడా స్పందించి న్యాయం జరిగేలా చూడాలని ఎమ్మెల్యేను కోరారు.

హాస్టల్‌లో ప్రవేశించిన వారిపై కేసు నమోదు

మహమ్మదాబాద్: అర్ధరాత్రి అక్రమంగా హాస్టల్‌లోకి ప్రవేశించిన ఇద్దరితో పాటు బెదిరించిన మరోవ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. మండల కేంద్రంలోని ఎస్సీ ఆనంద నిలయంలో రాత్రి 12 గంటల ప్రాంతంలో అదే గ్రామానికి చెందిన అజయ్, పవన్ కుమార్ అక్రమంగా ప్రవేశించారు. గమనించిన వాచ్‌ఉమెన్ మహేశ్వరి లోపలికి ఎందుకు వచ్చారని ప్రశ్నించారు. దీంతో వారిద్దరు ఆమెను పక్కకు తోసి వేసి.. దాడి చేసి తప్పించుకుపోయారు. తరువాత వచ్చిన సాయికుమార్ ఆమెను దుర్భాషలాడాడు. బెదిరింపులకు గురి చేశారు. దీంతో సోమవారం ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ శేఖర్‌రెడ్డి తెలిపారు.

ఏచూరి మరణం తీరని లోటు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం తీరని లోటని నాయకుడు గోపాల్ అన్నారు. సోమవారం క్రిష్టియన్‌పల్లి ఆదర్శనగర్ డబుల్‌బెడ్ రూం మహాసభ నిర్వహించారు. అదేవిధంగా లక్ష్మీదేవమ్మకు నివాళి అర్పించారు. పార్టీ ఉమ్మడి జిల్లా నాయకురాలిగా ఎనలేని సేవ చేశారని అన్నారు. కురుమూర్తి, చంద్రకాంత్, అనురాధ, వెంకటమ్మ, మోహన్ పాల్గొన్నారు.

హన్వాడ: టంకరలో సోమవారం సీతారాం ఏచూరి, లక్ష్మీదేవమ్మలకు ఘనంగా నివాళి అర్పించారు. మూడు సంవత్సరాల కార్యక్రమాల నివేదికను గ్రామ కార్యదర్శి రాములు ప్రవేశపెట్టారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రాములు, మండల కార్యదర్శి లక్ష్మయ్య, ఎల్లప్ప, వెంకటయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.